# Little Flower Degree College

(Affiliated to Osmania University)

Uppal, Hyderabad

**Managed by Brothers of St. Gabriel Educational Society**

**LEAD TO ILLUMINATE**



# TELUGU

## 2019-20

## Academic Year 2019 – 20

Throughout the academic year 2019 – 20, the Department of Telugu engaged in a variety of activities aimed at celebrating Telugu culture and heritage. Each event organized, served as a platform to showcase the richness and diversity of Telugu traditions.

## Faculty of Telugu

| | |
|---|---|
| HOD | Ms. Neelima |

## INDEX (2019 – 20)

| SNO | MONTH | DATE | ACTIVITY NAME | Participants | VENUE |
|---|---|---|---|---|---|
| 1 | JULY | 26th | Field Trip | 30 | Potti Sree Ramulu University |
| 2 | AUGUST | 21st, 22nd | Telugu Language Proficiency Competitions | 26,58,3,13 | P12, P13 |
| 3 | AUGUST | 29th | Telugu Bhasha Dinotsavam | 111 | Montfort hall |
| 4 | SEPTEMBER | 9th | Telangana Bhasha Dinotsavam | 104 | Montfort hall |
| 5 | SEPTEMBER | 14th | Movie Screening | 52 | I13 |
| 6 | DECEMBER | 30th | Festa Literaria Edge 19 | 13,14 | D01 |
| 7 | JANUARY | 29th | Skits Presentation | 12 | Montfort hall |
| 8 | FEBRUARY | 13th | Poetry Workshop | 117 | Montfort hall |
| 9 | FEBRUARY | 29th | Paper Presentation | | Badruka College |
| 10 | MAY | 16th | National Webinar | 65 | Online |

# July – Field trip

| DATE | ACTIVITY NAME | Participants | VENUE |
|---|---|---|---|
| 26th | Field Trip | 30 | Potti SreeRamulu University |

The Little Flower Degree College's Telugu branch organised a field trip for Telugu students to the Telugu University on July 26, 2019. During this visit, students explored various artworks and sculptures exhibited in the university's gallery, which brought them immense joy. They admired the paintings of renowned Telugu figures like Nannayya, Errana, Tikkana, and others, along with Rajaraja Narendra's depictions of scenes from the Mahabharata, which were held in high regard.

The students also witnessed the depiction of Kakatiya warrior queens and the goddess Rudrama Devi, along with numerous sculptures and artworks from the Kakatiya period, showcasing the rich cultural heritage of Telugu-speaking regions.

One notable aspect was a painting portraying the development of Hyderabad city from the past to the present, highlighting the transformations and landmarks achieved over time. Additionally, students were exposed to various styles of Telugu literature and scriptwriting, as well as the methods of creating manuscripts, all portrayed through artworks. Each painting conveyed a unique message, enriching the viewers with knowledge and insight.

The objective of this field trip was to provide students with a deeper understanding and appreciation of Telugu art and culture. The outcome was a sense of joy and enlightenment among the students, who gained substantial knowledge and cultural enrichment from the exhibition.

లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో తెలుగు విద్యార్థులను 26 జులై 2019 తారీఖున పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి క్షేత్ర పర్యటనకు తీసుకుని వెళ్ళాము. పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని ప్రదర్శన శాలలో ఎన్నో చిత్రాలను, శిల్పాలను చూసి విద్యార్థులు ఎంతో ఆనందించారు. తెలుగు కవులలో నన్నెచోడుడు, నన్నయ్య, ఎర్రన, తిక్కన యిలా మొదలైన మహానుభావులందరి చిత్రాలు చూడ చక్కగా ఉన్నాయి. ఇంకా రాజరాజ నరేంద్రుడు నన్నయ్య మహాభారతం రాయమని అభ్యర్థించిన చిత్రాలు వారి ఆస్థానం, ఎన్నో చిత్రాలున్నాయి.

కాకతీయుల వీరనారి, మహారాణి రాణిరుద్రమ దేవి చిత్రం రాజసం ఉట్టిపడేలా ఉంది. అలాగే కాకతీయుల ఏకశిలానగరం, ఎన్నో శిల్పాలు, చిత్రాలు ఉన్నాయి.

ఒక చిత్రంలో హైద్రాబాద్ నగరం నాటి నుండి నేటి వరకు ఏవిధంగా అభివృద్ధి చెందిందో కనులకు కట్టినట్లు చిత్రించారు. తెలుగు కవులు వారి రచన విధానం, తాళపత్ర గ్రంధాలలో ఏవిధంగా రచించేవారో యిలాంటి ఎన్నో చిత్రాలను ప్రదర్శించారు. ఒకొక్క చిత్రంలో ఒకొక్క విషయాన్ని తెలుసుకోవచ్చు. ఇదేవిధంగా అక్కడ ఉన్న ఒకో చిత్రం ఒక జ్ఞానాన్ని అందిస్తుంది. తెలుగు విద్యార్థులు ఈ ప్రదర్శనశాల లోని చిత్రాలను చూసి ఎంతో ఆనందించారు. ఈ క్షేత్ర పర్యటన ఆద్యంతం ఎంతో జ్ఞాన సముపార్జనను అందించింది.

**Group photo with the students of Telugu department**



Little Flower Degree College

(Affiliated to Osmania University)

Uppal, Hyderabad

Managed by Brothers of St. Gabriel Educational Society

## Visiting the gallery



Little Flower Degree College
(Affiliated to Osmania University)
Uppal, Hyderabad
Managed by Brothers of St. Gabriel Educational Society

# August – Telugu language proficiency competitions

| DATE | ACTIVITY NAME | Participants | VENUE |
|---|---|---|---|
| **21st, 22nd** | **Telugu Language Proficiency Competitions** | **26,58,03,13** | **P12, P13** |

The Telugu Department of Adhivaryam conducted Telugu language proficiency competitions on August 21st and 22nd. These competitions were held in classes P-12 and P-13. The judging panel consisted of Mrs. Harini and Mrs. Radha.

Some students from the school participated in these competitions, showcasing their interest and skills in various areas such as essay writing, recitation, painting, and poetry reading. Here are the details of the winners and their achievements:

1. Essay Writing:
   - First Prize: Bala Shailaja
   - Second Prize: Shri Priya
   - Third Prize: Madhu Bal

2. Samethalu:
   - First Prize: Bala Shailaja
   - Second Prize: Sneha
   - Third Prize: Vaishnavi

3. Chitra Varnana:
   - First Prize: Bhavani
   - Second Prize: Satvik
   - Third Prize: Shripriya

4. Poetry Reading:
   - First Prize: Dinesh
   - Second Prize: Akhil
   - Third Prize: Sindhuja

# Little Flower Degree College

(Affiliated to Osmania University)

Uppal, Hyderabad

**Managed by Brothers of St. Gabriel Educational Society**

తెలుగు శాఖ ఆధ్వర్యం లో ఆగస్ట్ 21 ,22 తేదీలలో తెలుగు భాషా ప్రావీణ్య పోటీలను నిర్వహించడం జరిగింది. కళాశాలలోని పి-12,13 గదులలో ఈ ప్ో టీలను నిర్వహించాము. న్యాయ నిర్ణేతలు గా శ్రీమతి హరిణి గారు, శ్రీమతి రాధ గారు విచ్చేశారు.

ఈ పోటీలలో కళాశాలలోని ఆసక్తి కల కొందరు విద్యార్థు లు పాల్గొన్నారు. అవి ఏమనగా,
1.వ్యాస రచన 2. సామెతలు 3. చిత్ర వర్ణన 4. పద్య పఠనం.
ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థుల వివరాలు
1.వ్యాసరచన: ప్రధమ బహుమతి – బాలశైలజ ద్వితీయ బహుమతి –శ్రీపి్రయ
తృతీయ బహుమతి –మధు బాల
2.సామెతలు: ప్రధమ బహుమతి – బాల శైలజ
ద్వితీయ బహుమతి –స్నేహ
తృతీయ బహుమతి – వైష్ణవి
3.చిత్ర వర్ణన: ప్రధమ బహుమతి – భవాని
ద్వితీయ బహుమతి –సాత్విక్
తృతీయ బహుమతి _శ్రీపి్రయ
4. పద్య పఠనం: ప్రధమ బహుమతి –దినేశ్
ద్వితీయ బహుమతి –అఖిల
తృతీయ బహుమతి _ సింధూజ


Essay Writing


Chitra Varnana

Little Flower Degree College
(Affiliated to Osmania University)
Uppal, Hyderabad
Managed by Brothers of St. Gabriel Educational Society

# August – Telugu Bhasha Dinotsavam

| DATE | ACTIVITY NAME | Participants | VENUE |
|---|---|---|---|
| 29th | Telugu Bhasha Dinotsavam | 111 | Montfort hall |

At Little Flower Degree College, we recently celebrated Telugu Language Day in our art gallery. The event was inaugurated by the principal, Rev. Bro. Vincent Reddy, and vice principal, Ms. Jayanthi Reddy. Telugu essayists Ms. Neelima, First- and Second-year Telugu students. Mr. Vincent Reddy extended his best wishes for Telugu Language Day, emphasizing the importance of students mastering their mother tongue. During the program, some students showcased their talents, while others spoke about the significance of Telugu language. Some students recited poetry, and Mrs. Neelima spoke about the ancient history of the Telugu language, dating back 400 years before Christ, and stressed the need for its preservation.

తెలుగు భాషా దినోత్సవంను కళాశాలలోని మాన్ ఫో ర్ట్ హాలో జరుపుకున్నాము. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రధానాచార్యులు విన్సెంట్ రెడ్డి గారు, ఉప ప్రధానాచార్యులు శ్రీమతి జయంతి రెడ్డి గారు విచ్చేశారు. తెలుగు ఉపన్యాసకురాలు శ్రీమతి నీలిమ, ప్రథమ  మరియు ద్వితీయ సంవత్సర తెలుగు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని  జ్యోతిప్రజ్వలనతో ప్రారంభించి, “మా తెలుగు తల్లికి మల్లె పూదండ ప్రార్థనాగీతం ఆలపించారు
కళాశాల ప్రధానాచార్యులు విన్సెంట్ రెడ్డి గారు విద్యార్థులకు తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు, విద్యార్థులు మాతృ భాష లో పట్టు సాధిస్తే ఏదైనా సాధించగలరని తెలిపారు.
ఈ కార్యక్రమం లో కొందరు విద్యార్థులు ఏకాంకికలు ప్రదర్శించారు. మరి కొందరు గిడుగు రామూర్తి గారి గురించి, తెలుగు భాషా ప్రాముఖ్యత ను గురించి ప్రసంగించారు. మరి కొందరు విద్యార్థులు ప్రముఖుల  వేష ధారణ లో వచ్చి పద్యాలు ఆలపించారు.
తెలుగు ఉపన్యాసకురాలు శ్రీమతి నీలిమ ప్రసంగిస్తూ తెలుగు భాష అతి ప్రాచీన భాష అని, క్రీస్తు పూర్వం 400 సంవత్సరం లోనే తెలుగుభాష ఉందని, వేయిసంవత్సరాల సాహిత్య చరిత్ర ఉందని తెలిపారు, ని, మాతృ భాషని, మాతృ దేశాన్ని ఎన్నడు మరువరాదని, మాతృ భాషపరిరక్షణకు అందరు కృషి చేయాలని తెలిపారు.

## Little Flower Degree College

(Affiliated to Osmania University)

Uppal, Hyderabad

**Managed by Brothers of St. Gabriel Educational Society**

### HOD Ms. Neelima addressing the student's




### Group photo with the participants



## September – Telangana Bhasha Dinotsavam

| DATE | ACTIVITY NAME | Participants | VENUE |
|---|---|---|---|
| **9th** | **Telangana Bhasha Dinotsavam** | **104** | **Montfort hall** |

Telangana Language Day was celebrated under the auspices of the Telugu Department in a grand manner
The chief guest for this program was retired teacher, famous poet and ghazal singer Mrs. Gaddam Shyamala. The principal of the college is Rev. Bro. Vincent Reddy, the vice-principal is Mrs. Jayanthi Reddy, and the Telugu lecturer are Ms. Neelima, Telugu students participated in the program started with the lighting of the Lamp and prayer song.

Mrs. Gaddam Shyamala speaking said that Kaloji's contribution to the development of Telangana literature and Telangana language is appreciable. Telangana Language Day is a day celebrated in Telangana state on September 9 every year under the auspices of the Telangana government. On the occasion of the 100th birth anniversary of Telangana writer Kaloji Narayana Rao, the Telangana government has declared Kaloji's birthday on September 9 as Telangana Language Day.

Those who have made special contributions in the field of language and literature in Telangana are awarded the state level Kalo Sahitya Puraskar from the Telangana State Department of Language and Culture.

Later, prizes were awarded to students who excelled in Telugu language proficiency competitions. After that, Rev. Bro. Vincent Reddy, Principal of the college, honoured Mrs. Shyamala with a memento.

# Little Flower Degree College

(Affiliated to Osmania University)

Uppal, Hyderabad

**Managed by Brothers of St. Gabriel Educational Society**

తెలంగాణ భాషా దినోత్సవం ను తెలుగు శాఖ ఆధ్వర్యం లో చాలా ఘనం గా జరుపుకునాాము.

ఈ కార్యకరమానికి ముఖ్య అతిధిగా విశ్రాంత ఆచార్యులు, ప్రముఖ కవయిత్రి, గజల్ గాయని శ్రీమతి గడ్డంశ్యామల గారు విచ్చేశారు. కళాశాల ప్రధానా చార్యులు శ్రీ విన్సంట్ రెడ్డి గారు, ఉప ప్రధానాచార్యులు శ్రీమతి జయంతి రెడ్డి గారు, తెలుగు ఉపన్యాసకులు శ్రీమతి నీలిమ గారు. తెలుగు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రార్థనాగీతం తో ప్రారంభించారు.

శ్రీమతి గడ్డంశ్యామల గారుప్రసంగిస్తూ తెలంగాణసాహిత్య వికాసానికి, తెలంగాణభాషకు కాళోజీ చేసిన కృషి అభినందననీయమని తెలిపారు. తెలంగాణ భాషా దినోత్సవం తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం సెప్టెంబరు 9న తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుపబడుతున్న దినోత్సవం. తెలంగాణ రచయిత కాళోజీ నారాయణరావు 100వ జయంతి సందర్భంగా. కాళోజీ పుట్టినరోజైన సెప్టెంబరు 9ని తెలంగాణ భాషా దినోత్సవంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణలో భాషా, సాహిత్యరంగంలో విశేష కృషి చేసిన వారికి తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ నుండి రాష్ట్రస్థాయి కాళోజీ సాహిత్య పురస్కారాన్ని ప్రదానం చేస్తారు. కాళోజీ గారు చేసిన సాహిత్య సేవ గురించి వివరించారు.

తరువాత తెలుగు భాషా ప్రావీణ్య పోటీలలో ప్రతిభ కనపర్చిన విద్యార్థు లకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం కళాశాల ప్రధానా చార్యులు శ్రీ విన్సంట్ రెడ్డి గారు, చేతుల మీదుగా శ్రీ మతి శ్యామల గారిని దుశ్శాలువాతో సన్మానించి జ్ఞాపిక ను అందించారు.

**Lighting the Lamp**





**Students attending the event**

- Paper Clipping



## కాళోజీ సాహిత్య సేవలు చిరస్మరణీయం

విజేతకు బహుతులను అందచేస్తున్న శ్యామల

**ఉప్పల్, న్యూస్‌టుడే:** తెలంగాణ సమాజానికి, సాహిత్యానికి ప్రముఖ కవి, రచయిత కాళోజీ చేసిన సేవలు చిరస్మరణీయమని ప్రముఖ కవయిత్రి శ్యామల అన్నారు. సోమవారం ఉప్పల్‌లోని లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజీలో కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్యామల విచ్చేసి మాట్లాడారు. ఈ సమాజానికి గొప్ప సాహిత్యాన్ని అందించారని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తెలుగు భాషా, సాహిత్యంపై పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ బ్రదర్ విన్సెంట్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ జయంతి, తదితరులు పాల్గొన్నారు.

10-Sep-19 | Page 01



విద్యార్థినికి జ్ఞాపికను అందజేస్తున్న కవయిత్రి శ్యామల

## మాతృభాషకు ప్రాధాన్యమివ్వాలి : కవయిత్రి శ్యామల

**ఉప్పల్, సెప్టెంబర్ 9 (ఆంధ్రజ్యోతి):** మాతృభాషకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యమివ్వాలని, మాతృభాషలో ప్రావీణ్యం సాధించిన వారే ఇతర భాషల్లో సులభంగా రాణించగలుగుతారని ప్రముఖ కవయిత్రి, గజల్ గాయని గడ్డం శ్యామల పేర్కొన్నారు. కాళోజీ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ కళాశాలలో జరిగిన భాషా దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాతృభాషలో పట్టు సాధించిన విద్యార్థులకే చక్కటి భావ వ్యక్తీకరణ సాధ్యమవుతుందని, దీంతో ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చునన్నారు.

ఈ సందర్భంగా తెలుగు భాషా ప్రావీణ్య పోటీలలో ప్రతిభకనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ బ్రదర్స్ విన్సెంట్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జయంతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఆంధ్రజ్యోతి ABN Tue, 10 September 2019
https://epaper.andhrajyothy.com/c/43417689


## లిటిల్ ఫ్లవర్ కాలేజీలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

**నవతెలంగాణ- హైదరాబాద్**

కాళోజీ నారాయణరావు జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సోమవారం ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కాలేజీలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కవయిత్రి గజల్ గాయని శ్రీమతి గడ్డం శ్యామల విచ్చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ బ్రదర్ వెన్సెంట్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కవయిత్రి మాట్లాడుతూ..కాళోజీ తెలంగాణ సాధన కోసం, తెలుగు భాష కోసం ఏనలేని కృషి చేశారని అన్నారు. మాతృభాష ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని తెలిపారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం


నవతెలంగాణ Tue, 10 September 2019
epaper.navatelangana.com/c/43418045

# ఘనంగా కాళోజీ జయంతి

ఉప్పల్ : ఉప్పల్‌లోని లిటిల్‌ఫ్లవర్ డిగ్రీ కళాశాల మ్యాన్‌పోర్ట్‌హాల్‌లో కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం సోమవారం నిర్వహించారు. ప్రముఖ కవయిత్రి, గజల్ గాయని గడ్డం శ్యామల హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ సాహిత్య వికాసం, తెలంగాణభాషకు కాళోజీ చేసిన కృషి అభినందనీయమన్నారు. భాషపోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు విన్సెంట్‌రెడ్డి, ఉపప్రధానాచార్యులు జయంతిరెడ్డి, తెలుగు ఉపన్యాసకులు నీలిమ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ హైదరాబాద్
Tue, 10 September 2019
https://epaper.ntnews.com/c/43419627

Little Flower Degree College
(Affiliated to Osmania University)
Uppal, Hyderabad
Managed by Brothers of St. Gabriel Educational Society

# September – Movie Screening

| DATE | ACTIVITY NAME | Participants | VENUE |
|---|---|---|---|
| **14th** | **Movie Screening** | **52** | **I13** |

On September 14th, we screened the film "Rudrama Devi" in the Telugu branch of Adwarya for class A-13 students. The movie sheds light on the Kakatiya dynasty and the remarkable story of Rudrama Devi, who prioritized the welfare of her country and its people. Despite centuries passing, her legacy remains influential. Rudrama, a brave woman and a key figure in the Kakatiya dynasty, was named successor by her father due to lack of a male heir. She married Veerabhadra and had two daughters. Rudrama led victorious military campaigns, notably against the Yadava rulers of Devagiri. Her story continues to inspire and guide today's youth.

తెలుగు శాఖ ఆద్వర్యం లో సెప్టెంబర్ 14వ తేదీన తెలుగు విద్యార్థులకు ఐ-13 గదిలో రుద్రమ దేవి చలన చిత్రం ప్రదర్శించాము. ఈ చిత్రం లో కాకతీయుల సామ్రాజ్యాన్ని గురించి తెలుసుకున్నాము. రుద్రమదేవి వంటి వనితలను గురించి తెలుసుకోవడంవల్ల నేటి యువత కు స్పూర్తిదాయకంగా ఉంటుంది. దేశ క్షేమాన్ని, ప్రజా హితాన్ని, కుటుంబ సంక్షేమాన్ని చూచుకుంటూ, ప్రజలను కన్నబిడ్డలుగా భావిస్తూ పరిపాలన చేసింది కాబట్టే ఆమె పాలించి శతాబ్దాలు గడచినా నేటికీ ఆమె పేరు స్మరింపబడుతూనే ఉంది. రుద్రమదేవి వీరనారి, కాకతీయుల వంశంలో ధ్రువతార. భారతదేశ చరిత్రలో రాజ్యాలను పరిపాలించిన మహారాణులలో రుద్రమదేవి ఒకరు. ఈమె అసలు పేరు రుద్రాంబ, ఈమె తండ్రి గణపతి దేవుడు. గణపతి దేవుడు పుత్రసంతానం లేకపోవడంతో రుద్రాంబను కుమారుడిలా పెంచి రుద్రదేవుడని నామకరణం చేశాడు. రుద్రమదేవిని చాళుక్యుడైన వీరభద్రుడికి యిచ్చి వివాహం చేశాడు. రుద్రమకు ఇద్దరు కుమార్తెలు, పెద్ద కుమార్తె ముమ్మడమ్మ, రెండవ కుమార్తె రుయ్యమ్మ. రుద్రమ తన సేనానులతో కలసి తిరుగుబాట్లను విజయవంతంగా అణిచివేసింది. రుద్రమదేవి ఎదుర్కొన్న దండయాత్రలలో దేవగిరి యాదవరాజుల దండయాత్ర అతిపెద్దది, కీలకమైనది. యాదవరాజు మహాదేవుడు ఓరుగల్లును ముట్టడించాడు. రుద్రమ యాదవులను ఓడించి దేవగిరి దుర్గం వరకు తరిమి కొట్టింది. మహాదేవుడు సంధికి వచ్చి యుద్ధ పరిహారంగా మూడుకోట్ల సువర్ణాలు చెల్లించాడుప్రఖ్యాత పథికుడు మార్కోపోలో చైనా దేశం నుండి తిరిగివెళ్ళి దక్షిణ భారతంలో గొప్ప రాజులలో రుద్రమదేవిని గూర్చి ఆమె పాలను గూర్చి బహువిధముల పొగిడాడు.

ఈ చిత్రాన్ని విద్యార్థులకు ప్రదర్శించడం వల్ల రుద్రమదేవిని గురించి తెలుసుకొని భావితరాలకు మార్గదర్శకులుగా నిలవాలని ఆశిద్దాం.



**Students Watching Rudrama Devi Movie**



# Little Flower Degree College

(Affiliated to Osmania University)
Uppal, Hyderabad
Managed by Brothers of St. Gabriel Educational Society

## December - Festa literaria Edge 19

| DATE | ACTIVITY NAME | Participants | VENUE |
|---|---|---|---|
| 30th | Festa Literaria Edge 19 | 13,14 | D01 |

Little Flower Degree College EDGE-19 Festa literaria Literary Competition was held on 30th December in college premises with great grandeur. Students from various colleges of the twin cities participated in these competitions. Telugu Language Proficiency Competitions were organized under the auspices of the Telugu Department.
They are
1. Tikamaka-Makatika (Proverbs)
2. Katha Cheputara Ooo Kodatara
Sarojini Naidu Vanita Mahavidyalaya Telugu Lecturer Ms. Padma Garu was the judge for this competition.
The college principal Rev. Bro Vincent Reddy and vice-principal Ms. Jayanthi Reddy presented prizes and certificates to the students who won in these competitions.

1."Tikamaka Makatika"
First Prize: T. Yamini - AIIEMC College
Second Prize: D. Kiran Kumar - R.G.K.I. College
Third Prize: P. Rishita - Little Flower Degree College

2. Katha Cheputara Ooo Kodatara
First Prize: V. Aravind - Little Flower Degree College
Second Prize: N. Vidya Sagar - IIMC College
Third Prize: T. Yamini - IIMC College

# Little Flower Degree College

(Affiliated to Osmania University)

Uppal, Hyderabad

**Managed by Brothers of St. Gabriel Educational Society**

లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాలలో ఎడ్జ్ -19 లో ఫెస్టాలిటరేరియా సాహిత్య పోటీలను డిసెంబర్ 30వ తారీఖున కళాశాల ప్రాంగణంలో చాలా ఘనంగా జరిగాయి. ఈ పోటీలకు జంటనగరాలకు చెందిన వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. తెలుగు శాఖ ఆధ్వర్యం లో తెలుగు భాషా ప్రావీణ్య పోటీలను నిర్వహించాము.

అవి 1. తికమక-మకతిక (సామెతలు)

2. కథ చెప్పుతార "ఊ " కొడతాము

ఈ పోటీలకు న్యాయనిర్ణేత గా సరోజినీ నాయుడు వనితమహావిద్యాలయ తెలుగు ఉపన్యాసకులు శ్రీమతి పద్మ గారు విచ్చేశారు.

ఈ పోటీలలో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు కళాశాల ప్రధానాచార్యులు శ్రీ విన్సెంట్ రెడ్డిగారు, ఉప ప్రధానాచార్యులు శ్రీమతి జయంతి రెడ్డిగారు బహుమతులను, ప్రశంసా పత్రాలను అందచేశారు.

తెలుగు భాషా ప్రావీణ్య పోటీలలో విజయం సాధించిన విద్యార్థులు

1.తికమక మకతిక (సామెతలు)

ప్రధమ బహుమతి టి. యామిని ఐ బహుమతులను, ప్రశంసా ఎమ్ సి కళాశాల

ద్వితీయ బహుమతి డి. కిరణ్ కుమార్ ఆర్.జి.కె.ఇ. కళాశాల

తృతీయ బహుమతి పి. రిషిత లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాల

2. కథ చెప్పుతార "ఊ " కొడతాము

ప్రధమ బహుమతి వి. అరవింద్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాల

ద్వితీయ బహుమతి ఎన్. విద్యా సాగర్ ఐ డిగ్రీ కళాశాల ఎమ్ సి కళాశాల

తృతీయ బహుమతి టి. యామిని ఐ డిగ్రీ కళాశాల ఎమ్ సి కళాశాల

# Little Flower Degree College

(Affiliated to Osmania University)

Uppal, Hyderabad

**Managed by Brothers of St. Gabriel Educational Society**

## Participation of student along with Judge



Little Flower Degree College
(Affiliated to Osmania University)
Uppal, Hyderabad
Managed by Brothers of St. Gabriel Educational Society

# January 2020 – Skits presentation

| DATE | ACTIVITY NAME | Participants | VENUE |
|---|---|---|---|
| **29th** | **Skits Presentation** | **12** | **Montfort hall** |

On 29th January, Telugu language essays were presented under the auspices of the Telugu Department at Little Flower Degree College. Not all Telugu students attended these performances.

Some Telugu students in their monologues are saying that these days the Telugu language is losing its glory, about the injustice being done to the Telugu language, about the conditions in which the importance of the Telugu language is declining day by day, how to restore the Telugu language in order to bring about revival, the people and the government have to take some kind of measures in the monologue "Maa Telugu Thali". And some Telugu students presented a monologue titled "Mahanubhavulu" which said that today's youth in the society are mostly sending their parents to old age homes and causing them mental anguish, and the injustices being done to the elderly in the society, and that their experiences in the society will show the way to others and they will be the guides for others and they should be supported by all. In this way, some students performed their monologues, the principal of the college, Reverend Brother Vincent Reddy, and the vice-principal, Mrs. Jayanthi Reddy attended these performances. Prizes were given to the students who succeeded in these Ekankis.

# Little Flower Degree College

(Affiliated to Osmania University)

Uppal, Hyderabad

**Managed by Brothers of St. Gabriel Educational Society**

లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖ అధ్వర్యంలో జనవరి 29వ తారీఖున తెలుగు భాషకు సంబంధించిన ఏకాంకిలను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలకు తెలుగు విద్యార్థులందరు హాజరైనరు. కొందరు తెలుగు విద్యార్థులు తమ ఏకాంకికలో ఈ రోజుల్లో తెలుగు భాష వైభవాన్ని కోల్పోతున్నదని, తెలుగు భాషకు జరుగుతున్న అన్యాయాన్ని గురించి, తెలుగు భాషా ప్రాముఖ్యత రోజురోజుకి క్షీణిస్తున్న పరిస్థితులను గురించి, ఏ విధంగా తెలుగు భాషకు పునర్వైభవాన్ని తీసుకురావాలో, ప్రజలు, ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకురావాలో అనే “మా తెలుగు తల్లి” ఏకాంకికలో ప్రదర్శించారు.

మరి కొందరు తెలుగు విద్యార్థులు సమాజములో నేటి యువత ఎక్కువగా తమ తల్లిదండ్రులను వృద్ధాశ్రమాలకు తరలించి వారికి మానసిక ఆవేదనను కలుగచేస్తున్నారో, సమాజంలో వృద్ధులపట్ల జరుగుతున్న అన్యాయాలను తెలిప, సమాజంలో వారి అనుభవాలను ఎందరికో మార్గాన్ని చూపుతాయని, వారు ఎందరికో మార్గదర్శకులుగా ఉంటారని వారిని అందరూ ఆదరించాలని తెలిపే “మహానుభావులు” అనే ఏకాంకికను ప్రదర్శించారు.

ఈవిధంగా కొందరు విద్యార్థులు తమ ఏకాంకికలను ప్రదర్శించారు, ఈ ప్రదర్శనలకు కళాశాల ప్రధానాచార్యులు రెవరెండ్ బ్రదర్ విన్సెంట్ రెడ్డి గారు, ఉప ప్రధానాచార్యులు శ్రీమతి జయంతి రెడ్డి గారు విచ్చేసారు. ఈ ఏకాంకిలలో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు.

**Group Photo with Participants**



# Little Flower Degree College

(Affiliated to Osmania University)

Uppal, Hyderabad

**Managed by Brothers of St. Gabriel Educational Society**


## Skit presentation by Students



# February – Poetry Workshop

| DATE | ACTIVITY NAME | Participants | VENUE |
| --- | --- | --- | --- |
| 13th | Poetry Workshop | 117 | Montfort hall |

On February 13th, in the Little Flower Degree College, a "Poetry Recitation Workshop" was conducted in the Montfort Hall. This workshop was guided by prominent poet and commentator Sri Chimpoodi Sree Ramamurthy. The esteemed guests for this event were the principal of the college, Reverend Brother Vincent Reddy, and as vice principal, Ms. Jayanthi Reddy. The event was managed by Telugu lecturer, Ms. Neelima.

During the Poetry Recitation Workshop, Sri Chimpoodi Sree Ramamurthy, Reverend Brother Vincent Reddy, Mrs. Jayanthi Reddy, and Mrs. Neelima, initiated the program with a lamp lighting ceremony and recitation of a prayer song. Sri Chimpoodi Sree Ramamurthy, while addressing the workshop, explained the importance of poetry, emphasized the significance of rhythm in poetry, and advised the students to understand the meaning and emotions behind the verses. He also mentioned that poetry should be recited with proper modulation, expressing both emotions and melody.

Students were encouraged to recite poems in three different styles and were given applause for their efforts. It was emphasized that the presence of Telugu poetry in everyday life is commendable. Students were also encouraged to continue practicing and reciting Telugu poetry fluently and eloquently. The workshop concluded with the acknowledgement and appreciation of Sri Chimpoodi Sree Ramamurthy by the college authorities

# Little Flower Degree College

(Affiliated to Osmania University)

Uppal, Hyderabad

**Managed by Brothers of St. Gabriel Educational Society**

లిటల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాలలో ఫిబ్రవరి 13వ తారీఖున తెలుగు శాఖ ఆధ్వర్యంలో “పద్యాలాపన కార్యశాల” ను మౌన్ ఫోర్ట్ హాలులో నిర్వహించారు. ఈ పద్యాలాపన కార్యశాలకు నిర్వహణ మార్గదర్శకులుగ ప్రముఖ కవి, వ్యాఖ్యాత శ్రీ చిమ్మపూడి శ్రీరామమూర్తి గారు విచ్చేశారు. ఈ కార్యక్రమానికి గౌరవాధ్యక్షుగా కళాశాల ప్రధానాచార్యులు రెవరెండ్ బ్రదర్ విన్సంట్ రెడిి, సభాధ్యక్షులుగా ఉప ప్రధానాచార్యులు శ్రీమతి జయంతి రెడ్డి గారు, కార్యదర్శులుగా తెలుగు ఉపన్యాసకులు శ్రీమతి నీలిమ గారు వ్యవహరించారు.

పద్యాలాపన కార్యశాలను శ్రీ చిమ్మపూడి శ్రీరామమూర్తి గారు, రెవరెండ్ బ్రదర్ విన్సంట్ రెడిి గారు, శ్రీమతి జయంతి రెడ్డి గారు, శ్రీమతి నీలిమ గార్ల చేతులమీదుగా జ్యోతి ప్రజ్వలన గావించి, ప్రార్థనా గీతం ఆలపించారు. శ్రీచిమ్మపూడి శ్రీరామమూర్తి గారు. కార్యశాలలో ప్రసంగిస్తూ పద్య ప్రాధాన్యాన్ని వివరిస్తూ చంధోబ్బద్ధమైనది పద్యమని, పద్యానికి రాగము కూడా ముఖ్యమని పద్యాలను వివరంగా చదవాలని, చదువుతున్నపుడె అర్థాన్ని, భావాన్ని గ్రహించాలని, పద్యాన్ని చంధోబద్ధాంగా రాయాలి, భావయుక్తముగా చదవాలి, రాగయుక్తముగా ఆలపించాలి తెలిపారు.

పద్యాలను తెలిపారు. విధాలుగా ఆలపించవచ్చని తెలిపి పద్యాలు పాడుతూ విద్యార్థులతో పాడించారు. స్వంతముగా పద్యాలు ఆలపించిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఇదివరకటి రోజలలో ప్రతిరోజూ ఇండ్లలో పెద్దవాళ్ళు భాగవత, భార్త, రామాయణ, పురాణాలు కథలు చెప్పి పిల్లలతో పద్యాలు వల్లె వేయించేవారు. ఆ పద్యాలు వల్లె పద్యాలు వల్లె పద్యాలు వల్లె పద్యాలు వల్లె పద్యాలు వల్లె పద్యాలు వల్లె పద్యాలు వల్లె తెలిపారు. విద్యార్థులందరూ తప్పనిసరిగా రోజుకో తెలుగు పద్యం నేర్చుకొని, చక్కగా ఆలపించాలని తెలిపారు. విద్యార్థులందరూ ఈ కార్యశాలలో పద్య ప్రాముఖ్యతని తెలుసుకొని తాము కూడా రోజుకో పద్యం నేర్చుకుంటామని తెలిపారు.

శ్రీ చిమ్మపూడి శ్రీరామమూర్తి గారిని కళాశాల ప్రధానాచార్యులు రెవరెండ్ బ్రదర్ విన్సంట్ రెడ్డి గారు శాలువాతో సన్మానించి, జ్ఞాపిక ను అందించారు.

## Introduction of the Chief Guest



**Plant gifted to the esteemed guest by Vice principal Ms Jayanthi Reddy and HOD - Ms. Neelima**



# February – Paper Presentation

| DATE | ACTIVITY NAME | Participants | VENUE |
|---|---|---|---|
| 29th | Paper Presentation | Group of People | Badruka College |

On February 29th, the Badruka College of Commerce and Arts and the Telangana Sahitya Academy jointly organized a national seminar on "Modern Telangana Fiction - Material Development (2000-2015)". Distinguished speakers highlighted the evolution and significance of Telangana literature, emphasizing the portrayal of rural and urban life in fiction. I presented a paper on "Telangana Stories - in Telangana Dialect", stressing the emotional depth and societal relevance of Telangana fiction. Dr Somaeshwara Rao, the college principal, honoured me with a certificate of appreciation, marking the success of the seminar in enriching our understanding of Telangana literature.

ఫిబ్రవరి 29 న బద్రుకా వాణిజ్య మరియు కళాశాలలో తెలంగాణ సాహిత్య అకాడమీ సంయుక్త అధ్వర్యంలో 'ఆధునిక తెలంగాణ కథాసాహిత్యం - వస్తురూప వికాసాలు' (2000-2015) అనే అంశం పై జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ జాతీయ సదస్సుకు గౌరవాధ్యక్షులుగా బద్రుకా కళాశాల ప్రధానాచార్యులు డా. కె. సోమేశ్వరరావు గారు, ముఖ్యాతిధిగా తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షులు శ్రీ నందిని సిద్ధారెడ్డి గారు, కీలక ఉపన్యాసకులుగా ప్రముఖ కథారచయిత్రి గా డా. ముదిగంటి సుజాతారెడ్డి గారు, విశిష్ట అతిథులుగా శ్రీ బన్న ఐలయ్యగారు, ఉస్మానియ విశ్వవిద్యాలయ తెలుగు శాఖ అధ్యక్షులు శ్రీమతి సూర్య ధనుంజయ్ గారు విచ్చేశారు. ఈ జాతీయ సదస్సును జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి ప్రార్థనాగీతం ఆలపించారు.

తెలంగాణ సాహిత్య అకాడమీ అధ్యక్షులు శ్రీ నందిని సిద్ధారెడ్డి గారు ప్రసంగిస్తూ తెలంగాణ సాహిత్యంలో కథలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, గాథాసప్తశతి కాలంనుంచే కథాసాహిత్యానికి ప్రాధాన్యం ఉందని, తెలంగాణ కవులు ఎన్నో రచనలు చేశారని, చేస్తున్నారని తెలిపారు. వ్యవహార భాషలో రచనలు ప్రజలకు బాగా చేరువవుతాయని తెలిపారు. ప్రముఖ కథారచయిత్రి డా. ముదిగంటి సుజాతారెడ్డి గారు ప్రసంగిస్తూ తెలంగాణ కథాసాహిత్యానికి విస్తృతమైన చరిత్ర ఉందని తెలిపారు. శ్రీ బన్న ఐలయ్యగారు ప్రసంగిస్తూ తెలంగాణ భాష జీవభాష ఎందరో కవులు

చాలా కథలు రచించారని ఇంకా సమాజాన్ని జాగృతం చేసే రచనలు రాయాలని తెలిపారు. శ్రీమతి సూర్య ధనుంజయ్ గారు తన ప్రసంగంలో బంజారాల జీవన విధానాన్ని గూర్చి, గ్రామీణ జీవన విధానాన్ని గూర్చి కథారచనలు ఇంకా రావాలని తెలిపారు

ఈ జాతీయ సదస్సులో నేను "తెలంగాణ కథలు - తెలంగాణభాషా" అనే అంశంపై పత్రసమర్పణ చేయడం జరిగింది. తెలంగాణ భాషలో ప్రేమ, ఆప్యాయత, ఆదరింపు ఉంటాయి. తెలంగాణ కథలో గ్రామీణ జీవన వాతావరణమే కాక పట్టణ జీవనాన్ని ప్రతిబింబించే రచనలు ఉన్నాయని, నాటి నుండి నేటి దాకా ఎందరో కవులు తెలంగాణ భాషలో కథారచనలు చేస్తున్నారని తెలిపాను.

ముగింపు సమావేశంలో కళాశాల ప్రధానాచార్యులు డా. సోమేశ్వర్ రావు గారు నన్ను శాలువాతో సన్మానించి ప్రశంసాపత్రాన్ని అందించారు. ఈ జాతీయ సదస్సు ఆద్యంతం ఎంతో జ్ఞానాన్ని అందించింది.

Paper Presentation



Little Flower Degree College

(Affiliated to Osmania University)

Uppal, Hyderabad

Managed by Brothers of St. Gabriel Educational Society

## Certification to Ms. Neelima HOD Telugu



# May – National Webinar

| DATE | ACTIVITY NAME | Participants | VENUE |
|---|---|---|---|
| 16th | National Webinar | 65 | Online |

In the context of the nationwide lockdown in India, faculty and students of various disciplines enthusiastically participated in several online seminars organized by different institutions. As part of this, the Telugu Department of the Little Flower Degree College conducted a national webinar on "Indian Culture - Tradition". Distinguished personalities, including spiritual leader Sri Ravikiran, spoke at the event. The principal of the college, Mr. Vincent Reddy, along with other faculty members, scholars, and students from various fields, contributed to the discussions.

Indian culture, in its essence, guides humanity towards truth and righteousness, emphasizing the significance of individuality within societal frameworks. It is characterized by its rich heritage in areas such as history, astronomy, Ayurveda, mathematics, and warfare, all reflecting the importance of human values such as knowledge, health, justice, productivity, and exchange, with a central focus on individual, family, and societal well-being.

The youth were encouraged to uphold the message of Indian culture: prioritizing character over self-interest, celebrating the pursuit of knowledge, and striving for personal growth aligned with truth and contentment, thereby embodying the essence of humanity.

Sri Ravikiran elaborated on "Indian Culture - Tradition", elucidating its profound aspects. Participants shared valuable insights, and certificates of participation were distributed, enriching everyone's knowledge. This national seminar contributed significantly to the intellectual growth of all participants.

లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాల భారతదేశ లాక్ డౌన్ సందర్భముగా అధ్యాపకులు, విద్యార్థులు ఇంకా నూతనోత్సాహముతో మెలగాలని వివిధ శాఖలు పలు అంతర్జాల సదస్సులను నిర్వహించడము జరిగింది. అందులో భాగముగా తెలుగు శాఖ ఆధ్వర్యములో "భారత దేశ సంస్కృతి – సంప్రదాయం" అనే అంశముపై జాతీయ అంతర్జాల సదస్సును నిర్వహించాము. ఈ సదస్సుకు వక్తగా ప్రముఖ పాత్రికేయులు, ఆధ్యాత్మిక వేత్త శ్రీ రవికిరణ్ గారు వ్యవహరించారు. ఈ సదస్సులో కళాశాల ప్రధానాచార్యులు శ్రీ విన్సెంట్ రెడ్డిగారు, ఉప ప్రధానాచార్యులు శ్రీమతి జయంతి రెడ్డి గారు, వివిధ కళాశాలల ఉపన్యాసకులు, అధ్యాపకులు, పరిశోధన విద్యార్థులు, వివిధ రంగాలలో పనిచేసేవారందరు పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతి, సంప్రదాయాల ప్రాధమిక రూపం మనిషిని సత్యము దిశగా పయనింపచేయడమే భారతీయ సంస్కృతి వైభవం, శాంతి సౌఖ్యాలను అందించడమే భారతీయ సంప్రదాయం, ప్రతివారిలో మానవత్వాన్ని తట్టిలేపడం భారతీయతలోని ఘనత. మనిషి కోరుకునే సుఖం, శాంతి, సంతోషం మానవీయ విలువల్లోనే దాగి ఉంటుందన్నది భారతీయ నినాదం. చరిత్ర, ఖగోళం, ఆయుర్వేదం, గణితం శాస్త్రీయత, యుద్ధవిద్యలు, అస్త్రశాస్త్రాలు, చతుషష్టి కళలు అన్నింటా మనదే పై విశిష్టత. మానవ జీవనంలో ఐదు ముఖ్య కోణాలు ఉన్నాయి. విద్య, స్వస్థత, న్యాయం, ఉత్పాదన, వినిమయం ఈ ఐదింటికి భారత దేశం పెద్ద పీట వేసింది. వ్యక్తి, కుటుంబం, సమాజపరమైన మానవీయ విలువలకు ప్రాధాన్యత.

యువతకు భారతీయ సందేశం: స్వార్థం కన్నా వ్యక్తిత్వం, వ్యక్తిత్వం కన్నా మూర్తిమత్వం గొప్పదని చాటి చెప్పిన దేశం. సుఖం కన్నా సంతోషం, సంతోషం కన్నా ఆనందం, ఆనందం కన్నా శాంతి, శాంతి కన్నా సత్యం గొప్పవని గుర్తించి సంపూర్ణ మానవుడిగా ఎదిగేందుకు కృషి జరగాలి.

ఈ జరగాలి. శ్రీ రవికిరణ్ గారు "భారతీయ సంస్కృతి – సంప్రదాయం" గురించి వివరించారు. ఈ సదస్సులో పాల్గొన్నవారందరూ చాలా బాగా వివరించారని వారి అభిప్రాయాలను తెలుయచేసారు. ఈ జాతీయ సదస్సులో పాల్గొన్నవరందరికి ధృవీకరణ పత్రాలను అందచేయడం జరిగింది. ఈ జాతీయ సదస్సు అందరికీ ఎంతో జ్ఞాన సముపార్జన అందించింది.

# Little Flower Degree College

(Affiliated to Osmania University)

Uppal, Hyderabad

**Managed by Brothers of St. Gabriel Educational Society**

## Flyer of webinar Session







Session